## వైఎస్సార్ ఆసరా సాయం రూ.6,394 కోట్లు విడుదల చేయనున్న జగన్

-వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ప్రోగ్రాం అబ్జర్వర్ ఎం.ఆర్.సి.రెడ్డి, -యువనేత వై.ప్రణయ్‌రెడ్డితో కలిసి సభా వేదిక, హెలిప్యాడ్‌ల పరిశీలన

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త



సీయం జగన్మోహన్‌రెడ్డి సభా వేదికను పరిశీలిస్తున్న దృశ్యం



హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

23న మంగళ వారం ఉరవకొండకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం కింద 4వ విడత సాయం 6,394 కోట్ల రూపాయలను బటన్ నొక్కి స్వయం సహాయక సంఘాల మహిళల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రాం అబ్జర్వర్ ఎం.ఆర్.సి.రెడ్డి అన్నారు. సోమవారం వారు పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలోని భారత్ పెట్రోల్ బంకు పక్కన ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగన్ సభా వేదిక, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను వైఎస్సార్‌సీపీ యువజనవిభాగం జోనల్‌ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలు, జీడిపల్లి బాధితులకు ఆర్థిక సాయం తదితర సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఉరవకొండ ప్రాంతంపై ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని అందుకే ఎన్నికలకు ముందు ఉరవకొండకు వస్తున్నారన్నారు. మహిళలు, అభిమానులు, పార్టీ, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలన్నారు. ఎం.ఆర్.సి.రెడ్డి మాట్లాడుతూ ఆసరా పథకం కింద 7 అసెంబ్లీ నియోజకవర్గాల అనంతపురం జిల్లాలోని మహిళలకే 238 కోట్ల రూపాయల సాయం అందనుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఏవిధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఎత్తు పెంచి హంద్రీనీవా కాలువ, ఇతరత్రా ప్రాజెక్టులను పూర్తీచేసి ఎవ్వరూ ఊహించని విధంగా గత 15 సంవత్సరాల్లో జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి దోహదపడ్డారో అదే బాటలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేడు అనంతపురం జిల్లాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి 80 కోట్ల రూపాయలు పెండింగ్ నిధులను విడుదలచేసి భూసేకరణ వేగవంగం అయ్యేలా చేయడం ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం తదితర ప్రాంతాలు సస్యశామలం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, కమ్మ, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.తేజోనాథ్, జోగి వెంకటేష్, కె.గోవిందు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న, పంచాయతీరాజ్, బీసీ విభాగాల జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, సి.పి.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## 24న జరిగే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

- సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త

42 రోజులపాటు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేసినా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం అలంభించిన నిరంకుశ వైఖరికి నిరసగా ఈనెల 24వ తేదీన రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసదూన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ, వైసీపీలు మినహా మిగిలిన సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, జనసేన తదితర పార్టీలు రాష్ట్ర బంద్‌లో పాల్గొంటున్నాయన్నారు. బందుకు అన్నివర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు.

## సమ్మె విరమణ, విధుల్లో చేరిన అంగన్‌వాడీలు..!

- కిటకిటలాడిన ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయం

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త



విధుల్లో చేరడానికి ఐసీడీఎస్ కార్యాలయం వచ్చిన అంగన్‌వాడీలు



విధుల్లో చేరేందుకు లేఖలు రాస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలు సమ్మె విరమించి సోమవారం విధుల్లో చేరారు. అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం నిషేదం విధించి విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని షోకాజ్ నోటీసులు జారీ చేసి కొత్త నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసిన క్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో అంగన్‌వాడీలు ఉదయాన్నే పట్టణంలోని ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు కార్యాలయం చేరుకొని అధికారులకు జాయినింగ్ లెటర్లు ఇచ్చారు. తాము గత ఏడాది డిసెంబర్ 12 నుండి వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర సమస్యల పరిష్కారానికి 41 రోజులు నిరవధిక సమ్మె నిర్వహించామని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమ్మెను విరమించి విధుల్లో చేరుతున్నామని జాయినింగ్ లెటర్లలో పేర్కొన్నారు. ప్రాజెక్టు పరిధిలోని 292 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 29 మంది మిని వర్కర్లు, 286 మంది హెల్పర్లు విదుల్లో చేరారని ప్రాజెక్టు అధికారులు వివరించారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించిన ఇద్దరు విద్యార్థినులు

-అభినందించిన జెడ్పీ సెంట్రల్ హై స్కూల్ హెచ్ఎం రాజేశ్వరి

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త



ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులు డి.కె.లహరి, వి.తనుజతో పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి

గత ఏడాది నవంబర్ 23న జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో ఉరవకొండ జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు డి.కె.లహరి, వి.తనుజలు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి సోమవారం తెలిపారు. పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులకు నాలుగు సంవత్సరాలపాటు నెలకు 1,000 రూపాయల వంతున కేంద్ర ప్రభుత్వం నుండి ఉపకార వేతనం అందుతుందన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం విద్యార్థినులను అభినందించారు.

## ఉరవకొండ నియోజకవర్గంలో 2,22,723 మంది ఓటర్లు

- పురుషులు 1,09,905 మంది, మహిళలు 1,12,788 మంది ఓటర్లు

- రాజకీయ పార్టీల సమావేశంలో ఈఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ

ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త



రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం అనంతరం ఉరవకొండ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 2,22,723కు చేరిందని నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి సి.వెంకటనారాయణమ్మ తెలిపారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మధ్యాన్నం నియోజకవర్గస్థాయి రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి ముందు నియోజకవర్గంలో 2,18,637 మంది ఓటర్లు ఉండగా 4,086 మంది ఓటర్లు పెరిగారన్నారు. మొత్తం 259 పోలింగ్ బూత్‌ల పరిధిలో పురుష ఓటర్లు 1,09,905 మంది, మహిళా ఓటర్లు 1,12,788 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 30 మంది ఉన్నారన్నారు. పురుషుల కంటే 2,883 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని వివిరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, బెలుగుప్ప, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల తహశీల్దార్లు శ్రీధరమూర్తి, ఓబులేసు, ఈరమ్మ, చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకులు సాయి క్రిష్ణ వంశీ, టీడీపీ నాయకులు నరిశేటి విజయభాస్కర్, నూతేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, జనసేన నాయకులు చంద్రశేఖర్, సీపీఐ నాయకులు తలారి మల్లి తదితరులు పాల్గొన్నారు.

## రామస్వామి దేవస్థానంలో అన్నదానం

గుత్తి, జనవరి 22 ప్రభాతవార్త



అన్నదానం చేస్తున్న దృశ్యం

అయోధ్యలో శ్రీబాల రాముని విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం కోట రామ స్వామి దేవస్థానంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాములవారి ప్రతిష్ఠ గావించిన అనంతరం ఏర్పాటు చేసిన శిబిరాల్లో భక్తులకు భోజన వసతిని కల్పించారు. 5 శతాబ్దాల హిందువుల ఆకాంక్ష నెరవేరినందుకు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా సీతారాములకు ప్రత్యేక పూజలు

కనగానపల్లి, జనవరి 22 ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలో సోమవారం శ్రీరాముని దేవాలయంలోని శ్రీ సీతారాముల స్వాముల వారికిప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి టెంకాయలుకొట్టి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున గ్రామస్తులకు అన్నదానం చేశారు. అలాగే మండల వ్యాప్తంగా శ్రీరాముని ఆలయంలో సీతారాములకు పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోనుగుంట్ల ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్లకు విశేష స్పందన

ధర్మవరం టౌన్, జనవరి 22 ప్రభాతవార్త



స్క్రీన్ల ద్వారా బాలరాముని ప్రాణ ప్రతిష్ట క్రతువును తిలకిస్తున్న భక్తులు

ధర్మవరం మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాలరాముని ప్రాణ ప్రతిష్ట క్రతువును ప్రత్యక్షంగా చూసి తరించారు. పట్టణంలోని పలు దేవాలయాలతో పాటు పలు కూడళ్లలో భారీ స్క్రీన్లను, ఎల్ఇడి టివిలను గోనుగుంట్ల ఏర్పాటు చేశారు. వీటి వద్ద పెద్దపెత్తున జనం గుమికూడి ప్రాణ ప్రతిష్ట క్రతువును చూశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని స్క్రీన్లలో తిలకించి రామయ్య కృపకు పాత్రులు అయినట్లు భావించారు. ఈ స్క్రీన్లను ఏర్పాటు చేసిన గోనుగుంట్ల సూర్యనారాయణకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ స్క్రీన్ల పనితీరుతో పాటు భక్తుల సౌకర్యాలను స్థానిక గోనుగుంట్ల అనుచరులు డిష్ రాజు, నబీరసూల్, అరవిందరెడ్డి, నారాయణస్వామి, దుస్సా క్రిష్ణ, రాప్తాటిరాము పర్యవేక్షించారు.

## ప్రొఫెషనల్స్ వింగ్ మీటింగ్‌ను విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జనవరి 22 ప్రభాతవార్త



28న జరిగే ప్రొఫెషనల్ వింగ్ మీటింగ్‌కు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్సీను ఆహ్వానిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదిన ఆదివారం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ తరుపున యాదవ కళ్యాణ మండపంలో ప్రొఫెషనల్స్ కనెక్ట్‌విత్‌లీడర్ టౌన్ హాల్ మీటింగ్ సమావేశానికి మడకశిరనియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు, మేధావులు, డాక్టర్లు, లాయర్లు, ఐటి ప్రొఫెషనల్స్, ఇతరరంగాల నిపుణులు మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిపిడబ్ల్యూ హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శివరాజ్, మడకశిర టిపిడబ్ల్యూ అసెంబ్లీ అధ్యక్షుడు నాగరాజు, టిపియు సభ్యులు రవిబాబు పాల్గొన్నారు.

## బిసిలకు రక్షణ చట్టం తెచ్చే ఏకైక పార్టీ తెదేపానే - సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి, జనవరి 22, ప్రభాతవార్త



మినీ మ్యానిఫెస్టో కరపత్రాన్ని పంపిణీ చేస్తున్న సామకోటి ఆదినారాయణ

బిసిలకు రక్షణ చట్టం తెచ్చే ఏకైకపార్టీ తెలుగు దేశంపార్టీయేనని శ్రీసత్య సాయిజిల్లా తెదేపా కార్య దర్శి సామకోటి ఆదినారా యణపేర్కొన్నారు. సోమ వారం మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో తెదేపా మాజీ ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు, జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బాబుష్యూరిటీ, భవిష్యత్‌గ్యారెంటీ, మినీ మ్యానిఫెస్టోపై నిర్వహించిన కార్యక్రమం నందు ఆయన మాట్లాడుతూ, బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని, బిసి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి సబ్సిడీ రుణాలు మంజూరు చేసిన ఘనత నారాచంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైసిపిప్రభుత్వంలో బిసి కార్పోరేషన్లకు ఒక్కరూపాయికూడా నిధులుఇవ్వలేదని, ఇటువంటితరుణంలో బిసిలందరూ ఏకతాటిపైకి వచ్చి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి అఖండవిజయాన్ని అందించాలని ఆయనవిజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెన్నకేశవ రెడ్డి, కె.శివయ్య, వెంకటేష్, నాగరాజు, నాగప్ప, చెరువు కుళ్ళాయప్ప, ఎన్.రాగెప్ప, చెన్నప్ప, ఈశ్వర్ పాల్గొన్నారు.

## శ్రీరామతీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో సీతా రామ కళ్యాణోత్సం

అమరాపురం,జనవరి 22,ప్రభాతవార్త:



శ్రీరామ కళ్యాణోత్సవ దృశ్యం

మండల కేంద్రంలో శ్రీరామతీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో సీతా రామ కళ్యాణోత్సవాన్ని సోమవారం వైభవంగా శ్రీ సరస్వతి విధ్యా మందిరం పాఠశాల ఆవరణం నందు నిర్వహించారు.అయోధ్య యందు శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా అమరాపురం నందు శ్రీ ప్రసన్నలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఉన్న శ్రీరామ మందిరం నందు అఖండ రామ భఝన కార్యక్రమం మరియు హోమాది కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో భక్తులు నిర్వహించారు.ఆదేవిధంగా హిందూ సోదరులు శ్రీరామ లక్ష్మణ సీతా దేవి సమేత విగ్రహాలను శ్రీ లక్ష్మి వెంకట్వేర దేవిలయం నుండి ఊరేగింపుగా వివిధ సాంస్కృతి కార్యక్రామాల మధ్య తీసుకోని వచ్చి విశేష పూజలు నిర్వహించారు.అదేవిధంగా స్వామి వారి విగ్రహ ప్రతిష్టాన అయోధ్యలో జరుగుతున్నందున దినిని విక్షించడానికి స్క్రీన్ ఏర్పాటు చేశారు.అమరాపురంలోని శ్రీ సరస్వతి విధ్యా మందిరం నందు శ్రీరామ కళ్యాణోత్సవంతో పాటు భక్తి పరోషమైనటువంటి భసన కార్యక్రమాలను మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.శ్రీరామతీర్థ క్షత్ర ట్రస్టు సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో శ్రీరామ చిత్ర పటాన్ని వెండి రథంలో ప్రతిష్టాపన చేసి గ్రామంలో పేద్ద ఎత్తు శోభ యాత్ర నిర్వహించగా హిందూ సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ముఖ్యులకు ఘనంగా సన్మానకార్యక్రమం నిర్వహించారు.

## అయోధ్య రామాలయానికి మద్దతుగా గోరంట్లలో భారి ర్యాలీ

- ఊరేగింపులో బీజేపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

గోరంట్ల,జనవరి 22,ప్రభాతవార్త:

అయోధ్యలో రమయ్య ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకోని సోమవారం పట్టణంలో శ్రీరాముని చిత్ర పటానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.భారి స్థాయి డిజేలు ఏర్పాటు చేసి కసాయ జండాలు చేత పట్టుకోని శ్రీరామ నామ స్మరణతో కదిరి రోడ్డులోని పెట్రోల్ బంక్ నుంచి ఊరేగింపు ప్రారంభించారు.అలా ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన గుండా బాపాండు కూడలి,చిత్రవతి నది వంతెన మీదుగా బ్యాంక్ ప్రాతం నుంచి గుమ్మయ్యగారిపల్లి కూడలి వరకు సాగింది.అనంతరం అదే మార్గం గుండా ఊరేగింపుగా వచ్చి పట్టణంలోని శ్రీకోదండరాముని ఆలయం వద్దకు చేరుకోని ముగించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పెద్ద ఏత్తున జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం బస్టాండ్ కూడలిలో ప్రాసాదం అందించారు.ఈ ర్యాలీలో బీజేపి జిల్లా అధ్యక్షుడు జిఎం.శేఖర్,కిసాన్ మార్చ్ అధ్యక్షులు శంకర్‌రెడ్డి,మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి,అసెంబ్లి కన్వీనర్ శ్రీనివాసులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు వెణు,రసభ,లక్ష్మినారాయణ,పోముతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.ఊరేగింపులో యువత ఎంతో ఉత్సహంతో పాల్గోన్నారు.

## ఎంఈఓల చేతులమీదుగా క్యాలెండర్ అవిష్కరణ

గోరంట్ల,జనవరి 22,ప్రభాతవార్త:



క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన క్యాలెండర్‌ను ఎంఈఓలు రెడ్డప్ప, గోపాల్ చేతులమీదుగా సోమవారం ఎంఆర్‌సి పాఠశాల ప్రాగంణంలో గోరంట్ల పట్టణంలోని ప్రైవెట్ పాఠశాల కరస్పడెంట్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ ప్రైవెట్ పాఠశాలల కరస్పడెంట్లు వివేకానంద పాఠశాల ప్రవీణ్‌కుమార్,నారాయణ పాఠశాల లక్ష్మిపతి,శాంతినికేతన్ పాఠశాల ఓబుల్‌రెడ్డి,న్యూమాంటేశ్వర పాఠశాల రామ్మోహన్‌రెడ్డి, ఉదయ్‌కిరణ్ పాఠశాల మధుసూధన్,బ్రండ్‌వే పాఠశాల గౌస్ భాషా,సక్‌సెస్ పాఠశాల అంజన్‌రెడ్డి,జ్ఞానేశ్వర పాఠశాల రత్నమ్మ తదితరులు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు.

## అయోధ్యకు మద్దతుగా వానరులు ప్రత్యేక పూజలు

గోరంట్ల,జనవరి 22,ప్రభాతవార్త:



శ్రీరామునికి పూజలు చేస్తున్న వానరం

మండల పరిధిలోని అయోధ్య రామాలయంకు మద్దతుగా బూదిలి రామాలయంలో వనవోలు పంచాయతీ గుంటిపల్లి గ్రామ రామాలయం గోపురంపైన జండా ఆవిష్కరన చేస్తు వానరులు ప్రత్యేక అకర్షనగా నిలచాయి.మండల వ్యాప్తంగా వానరులు పూజలు చేయడం సోషియల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో మండలంలోని ప్రజలు అశ్చర్యనికిలోనయ్యారు.

## వి.అగ్రహారంలో ఘనంగా శ్రీరామ భజన

అమరాపురం,జనవరి 22,ప్రభాతవార్త:



భజన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలో వి.ఆగ్రహారం గ్రామం నందు అయోధ్య యందు బాలరాముని విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా ఘనంగా శ్రీరామ భజన కార్యక్రమం గురువు ఈరన్న స్వామి ఆధ్వర్యంలో జరిగింది.గ్రామ ప్రజలు మరియు భజన బృందం గ్రామంలో ప్రధాన దేవాలయాల గుండా రామ భజన నిర్వహిస్తూ శ్రీరామ చిత్ర పటాన్ని ఊరేగింపు నిర్వహించారు.గ్రామంలో ప్రధాన దేవాలయలు అయిన ఆంజనేయస్వామి దేవాలయం,గ్రామదేవతల దేవాలయాల యందు విశేష పూజలను నిర్వహించారు.అదేవిధంగా శ్రీరాముని ప్రీతి పాత్రంగా ఉండే పానకం,పెసర బ్యాల్లు భక్తులకు అందజేశారు.అయోధ్య యందు దాదాపు 500 ఏళ్ల నాటి శ్రీరాముని దేవాలయాన్ని నిర్మించి సనాతన ధర్మాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోడి కాపాడాడని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## వైభవంగా అయోధ్య రాముల వారి ఊరేగింపు....

రాయదుర్గం, జనవరి 22 ప్రభాతవార్త:



ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీసీతారాముల చిత్రపటాన్ని ఊరేగిస్తున్న భక్తులు

పట్టణంలో లక్ష్మి బజారులో కొలువు దీరిన శ్రీ లక్ష్మినారాయణ ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరాముని పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలయ కమిటి గౌరవాద్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, అధ్యక్షులు గెల్లి రామ రాజు, ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి సత్యం కంప్యూటర్ రాజశేకర్‌రెడ్డి, కోశాధికారి గెల్లి వాసుల ఆధ్వర్యంలో మహిళా భక్తులు కలశాలు చేతబట్టి శ్రీసీతారాముల చిప్రటంతో ఊరేగింపుగా వెళ్తుండగా అనేక మంది భక్తులు జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ శ్రీరామ నామస్మరణం పాటించారు. భజన బృందాలు భక్తి పాటలతో భజనలు చేస్తుండగా భక్తులు ఆలరిస్తూ అయోధ్య రాముడికి ప్రత్యేక పూజలు చేస్తూ భరించారు. శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయం నుండి ప్రధాన రహదారి గుండా పట్టణంలోని వినాయక కూడలి వరకు ఊరేగింపుగా వెళ్లి తిరిగి స్వామివారి ఆలయం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీ లక్ష్మినారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీసీతారాముల చిత్రపటంకు అర్చకులు ప్రత్యేక పూజలు చేసి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఊరేగింపు, పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తుకు ఆలయ కమిటి గౌరవాద్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ బోయ శేఖర్ దంపతులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బండి జయరాములు,పెద్దమడి ఆనంద్‌రెడ్డి, వాల్మీకి సంక్షేమ సేవా సమితి సంఘం ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు సిద్దలింగప్ప, జయంతి సురేష్, గార్మెంట్ శివ, మిత్రుడు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, శ్రీ లక్ష్మినారాయణ హమాలి యూనియన్ సంఘం ఉపాధ్యక్షుడు నాగరాజు, సభ్యులు బండి నాగరాజు, కణేకల్లు శీన, గంగాధర, బండి వెంకటేశులు, బండి ఆంజినేయ, సిద్దేశ్వర తదితరులు పాలొనగన్నారు.

## సమాజం,కుటుంబ బాంధవ్యాల నిర్మాణాన్ని ఆనాడే చాటిచెప్పిన మహనీయుడు మహర్షి వాల్మీకి....

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనలో బండి క్రిష్టప్ప....

రాయదుర్గం, జనవరి 22 ప్రభాతవార్త:



వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు...

సమాజం, కుటుంబ బాంధవ్యాల నిర్మాణాన్ని ఆనాడే సమాజానికి వివరించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు బండి క్రిష్టప్ప పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని టవర్‌క్లాక్ ఆవరణలో మహర్షి వాల్మీకి వినరగహ ప్రతిష్టాపన వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, నాయకులతో కలిసి అర్చకులు ప్రసన్నస్వామి చేతుల మీదుగా గణపతి పూజ, మంత్రోచ్చరణతో అధ్యక్షుల చేతులమీదుగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గావించారు. అనంతరం అధ్యక్షులు బండి క్రిష్టప్ప మాట్లాడుతూ అయోధ్యలో అందరి ఆరాధ్యదైవం సమాజానికి మానవ విలువలను తెలియపరిచిన రామాలయం నిర్మాణం, శ్రీబాలరామచంద్రుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న విషయం మనకు అందరికి విధితమే. ఈ అద్భుతమైన ఘట్టం దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా రాయదుర్గంలో ఆదికవి మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట చేయడం నా వాల్మీకి సామాజిక వర్గం జన్మ సార్థకమైందని భావోద్వేగమైన ప్రసంగం చేశారు. దీంతోపాటు పట్టణంలోని కోట మారెమ్మ దేవాలయం వద్ద నిర్మాణంలో ఉన్న వాల్మీకి కళ్యాణమండపం పునరుద్దరణ పనులు తొందర్లోనే పూర్తి అవుతాయని ఆయన పేర్కొన్నారు. మునుముందు రాజకీయాలకు అతీతంగా అందరి కలియకతో వాల్మీకి సోదరులు ఐకమత్యంతో వాల్మీకి కళ్యాణమండపం ప్రారంబోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం వాల్మీకి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్‌టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ఉప కార్యదర్శి నారాయణస్వామి, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి పైతోట రఘు, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి మహర్షి విగ్రహం ప్రతిష్టించారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు, వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మార్మోగిన శ్రీరాముని తారక మంత్రం

పుట్టపర్తిటౌన్, జనవరి 22, ప్రభాతవార్త



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీరామ భక్తులు

అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట చేపడుతున్న సందర్భంగా పట్టణంలో శ్రీరాముని తారక మంత్రంతో భక్తులు పెద్ద ఎత్తున ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఆర్.వి.జానకీరామయ్య కల్యాణ మండపం నుండి హిందూవుల ఆధ్వర్యంలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువత జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోనే గాక మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలో ఈ వేడుకలు ప్రజల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోకులం రామాలయంలో దేవతా మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అదే విధంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నో యేళ్ళుగా వివాదంలో ఉన్న రామ జన్మభూమిని రాముడి గుడి నిర్మాణంకై సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో భవ్య రామమందిరం జరిగిందని, ఈనేపథ్యంలో అయోధ్యలో భవ్యబాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈ రోజు దేశవ్యాప్తంగా సీతారాముల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోలాహలంగా పండుగ వాతావరణంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## పాదయాత్రలో పాల్గొన్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

బుక్కపట్నంరూరల్, జనవరి 22, ప్రభాతవార్త



ఎమ్మెల్యే పాదయాత్రలో పాల్గొన్న బుక్కపట్నం మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు దృశ్యం

పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు అందించే బృహత్తర పథకం ప్రారంభోత్సవం సందర్భంగా పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ రోజు పాదయాత్ర నందు బుక్కపట్నం మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు. బుక్కపట్నం మండల ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి పార్వతి పతాంజలి, ఎంపిటిసి నీలూరి ఈశ్వర్, డీలర్ నాగభూషణ, జెఎసి కన్వీనర్ నారాయణ స్వామి, మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా, తదితరులు ఈ పాదయాత్రలో పాల్గొని ఎమ్మెల్యేతో పాటు కదంకలిపారు.

# ముఖ్యమంత్రి పర్యటనలో అప్రమత్తంగా విధులు నిర్వహించండి

## -జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి


శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, జనవరి 22, ప్రభాతవార్త**

ఈ నెల 23 మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గన్నవరం విమానాశ్రయం నుండి శ్రీసత్యసాయి విమానాశ్రయంకు వచ్చి అటు నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో ఉరవకొండ బయలుదేరి వెళతున్నందున జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టంగా పూర్తి అప్రమత్తతో విధులు నిర్వహించాలని ఎస్.పి.ఎస్.వి.మాధవ రెడ్డి అందించారు. ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సత్యసాయి విమానాశ్రయం చుట్టూ భద్రత పటిష్టంగా ఉండాలని, వైజంక్షన్, ధర్మశాల, రామాలయం, ప్రశాంతి పెట్రోల్ బంక్, ధర్మశాల ఎంట్రీ పాయింట్, కర్ణాటకనాగేపల్లి, గణేష్ సర్కిల్, బీడుపల్లి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంతాలలో ఎక్కడెక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాట్లుపై సమీక్షించారు. బందోబస్తు బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తిలోని సాయి అరామం నందు బందోబస్తుకు వచ్చిన సెక్టార్ ఇన్‌చార్జ్ అధికారులకు బ్రీఫింగ్ చేసి పలు సూచనలు, సలహాలు నిర్వహించే పోలీసు బృందాలు, బాంబ్ స్క్వాడ్, సెక్టార్ ఇన్‌చార్జ్ రూట్ బ ందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ముఖ్యమంత్రి విమానాశ్రయం నుండి వెళ్ళే వరకు పోలీసు అధికారులకు కేటాయించిన పాయింట్లలో పూర్తిగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అదనపు ఎస్‌పి 1, డిఎస్‌పిలు 4, సిఐలు 10 మంది ఎస్‌ఐలు 31 మంది, ఎఎస్‌ఐలు/హెడ్ కానిస్టేబుళ్ళు 94 మంది, పోలీసులు 150 మంది, మహిళా పోలీసులు 12 మంది, హోంగార్డులు 40 మంది, మొత ంత 500 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఎఆర్ డిఎస్‌పి విజయ్‌కుమార్, డిఎస్‌పిలు వాసుదేవన్, హుస్సేన్ పీరా, శ్రీలత, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, సిఐ కొండారెడ్డి, రాగిరి రామయ్య, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# శ్రీరామనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

**విడపనకల్లు, జనవరి 22 ప్రభాతవార్త**

అయోధ్యలో శ్రీబాలరాముడి విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లోని దేవాలయల్లో పూజా కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి. నగర సంకీర్తనలు, భజనలు, ప్రసాద వితరణ కార్యక్రమాలు జోరుగా సాగాయి. ప్రజలు పెద్దఎత్తున వీధుల్లో భారీ ప్రదర్శనలు చేశారు. జైశ్రీరామ్ నినాదాలతో గ్రామాలు మారుమ్రోగాయి. కాషాయ జెండాలతో భక్తి గీతాలను ఆలపిస్తూ నగరసంకీర్తన చేశారు. ఆంజనేయస్వామి ఆలయాలు రామనామస్మరణతో మార్మోగాయి. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు కొనసాగాయి. భక్తజన కోలాహలం నడుమ పండుగ వాతావరణం నెలకొంది.


నగరసంకీర్తన చేస్తున్న దృశ్యం

ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పలు ఆలయాలో రంగురంగు పూలు, తమలపాకులతో అలంకరణ, కుంకుమార్చన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు :** మండల కేంద్రంలోని అంబేద్కర్‌కాలనీలో గల దుర్గాదేవి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో రామమందిరంలో శ్రీబాలరాముడి విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని దుర్గాదేవి ఆలయం వద్ద అన్నదాన కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# పేదల ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి సాయం..!

## -సీయంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త**


బాధితులకు సీయంఆర్‌ఎఫ్ సాయం చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్సీ

ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న పేదలకు వరంగా నిలుస్తోందని ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తన నివాసగృహంలో నియోజవకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బాధితులు ముగ్గురికి 6.65,000 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. అనారోగ్యం బారినపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన విడదపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామానికి చెందిన కజ్జి వనితమ్మకు 2,50,000 రూపాయలు, కడదరబెంచి గ్రామానికి చెందిన అరుదప్పగారి రాజమ్మకు 65,000 రూపాయలు, వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి తండాకు చెందిన సభావత్ సరోజాబాయికు 3,50,000 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు అనేక వ్యాధులకు ఉచిత వైద్యం అందించే సదుపాయాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కల్పించారన్నారు. ఆరోగ్యశ్రీ కింద లేనటువంటి వ్యాధుల చికిత్స నిమిత్తం ఖర్చుచేసిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేయడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ యం.వి.రమణయాదవ్, నాయకులు దుద్దేకుంట సూరి, తిరుపాల్ యాదవ్, తిప్పారెడ్డి, కాకర్ల నాగేశ్వరరావు, డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ సోమర జయచంద్రనాయుడు, కొనకొండ్ల రామచంద్ర పాల్గొన్నారు.

# కంచిలో శుభకార్యానికి వెళ్లి వస్తు..

## - కారు బోల్తా.. తల్లికుమారుడు దుర్మరణం

## - మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**పెనుకొండ, జనవరి 22 ప్రభాతవార్త**


మృతి చెందిన తల్లి కుమారుడు

కంచిలో ఓ శుభ కార్యానికి హాజరై గంటలో ఇంటికి చేరుకునే ఓ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైంది. కుటుంబ యజమాని, అతని తల్లి దుర్మరణం చెందిన సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ వద్దా సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల మేరకు ధర్మవరంకు చెందిన సిల్క్ హౌస్ యజమాని పార్థసారధి(50) తమిళనాడు రాష్ట్రం కంచిలో వివాహ రిసెప్షన్‌కు కుటుంబంతో సహ హాజరయ్యారు. కార్యక్రమం ముగించుకొని ఆదివారం సాయంత్రం ధర్మవరంకు తిరుగు ప్రయాణమయ్యాయి. ఈ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున పెనుకొండ సమీపంలో 44వ జాతీయ రహదారిపై వారు ప్రయాణిస్తున్న క ఆరు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పార్థసారధి అతని తల్లి తులసమ్మ (75) అక్కడికక్కడే మ ృతి చెందారు. భార్య మంజుల, కుమార్తె కృష్ణ సౌమ్య, కుమారుడు అఖిల్ జస్వంత్‌లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృత దేహాలను పోస్టు మ ఆర్టం నిమిత్తం పెనుకొండప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గంటలో తమ గమ్య స్థానానికి చేరుకునే నేపథ్యంలో కుటుంబం మ ఒత్తం రోడ్డు ప్రమాదానికి గురికావడం పలువురిని కలచివేసింది. ప్రమాదంలో తల్లి కుమారుడు ఇద్దరు మరణించడంతో బంధువులు స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# చంద్రబాబు సభలకు వస్తున్న జన ప్రభంజనంతో వైసీపీలో వణుకు

## - రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ ఇంటికి పోవాలి

## - తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

**పెనుకొండ, జనవరి 22 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న సవిత

చంద్రబాబు సభలకు వస్తున్న జన ప్రభంజనంతో వైసీపీలో వణుకు పుడుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక విపరీతంగా ధరలు పెంచుతూ పేదలపై భారం మోసపారని విమర్శించారు. అంగన్‌వాడీ టీచర్ల జీతాలను పెంచాలని నిరసన చేపట్టితే వారిని ఉద్యోగాల నుంచి తొలగించడం సిగ్గు చేటని మండి పడ్డారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. దొంగ ఓట్లను చేర్చి దొడ్డి దారిన గెలవాలని అనుకుంటున్న వైసీపీ నాయకులు ఆటలు ప్రజాగ్రహం ముందు సాగవన్నారు. చంద్రబాబునాయుడు పర్యటనలకు వస్తున్న ప్రజాదారణతో వైసీపీలో వణుకు పుడుతోందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన ప్రజలు వైసీపీ ప్రభుత్వంను ఇంటికి పంపడానికి సిద్దంగా ఉన్నారని ఆమె ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ ఎంపిటిసి గోవిందరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి శాసన కోట వెంకటేష్, కురుభవాండ్లపల్లి, మాజీ సర్పంచు సోమశేఖర్, మాజీ ఎంపిపి నరసింహులు, త్రివేంద్రనాయుడు, మాజీ వైస్ సర్పంచి సుబ్రహ్మణ్యం ఊటుకూరు రామచంద్రచౌదప్ప, ఆదెప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య రామునికి పూజలు

**అగళి, జనవరి 22 ప్రభాతవార్త**

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట అనంతరం, అదే సమయంలో రామాపురం ఆంజినేయస్వామి దేవాలయంలో తెల్లవారు జామునుంచే పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలను ఘనంగా నిర్వహించి, స్వామి మూల విరాట్‌లను రంగురంగు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామం మొత్తం ఆడ, మగ అన్నతేడా లేకుండా పిల్లలు,పెద్దలు సైతం స్వామి పూజల్లో పాల్గొన్నారు. అగళిలో సీతారామాంజినేయస్వామి మూల విరాట్‌లకు అభిషేకాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు మహా మంగళ హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇంటిపైన సీతారముల జెండాను ఎగురవేయడంతోపాటు వీధులన్నీ సీతారాముల జెండాలతో నిండిపోయాయి. అగళి ముఖ ద్వారం వద్ద పెద్ద ఎత్తున సీతారాములతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అందరూ శ్రీరామ జపంతో అగళి మండలం మారుమ్రోగింది. సీతారాముల మూల విరాట్‌లను రంగు రంగుపూలతో అలంకరించి ఊరేగించారు. పుర వీధుల్లో మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు జై శ్రీరామ్ నినాదంతో నృత్యాలు చేశారు. తలపాగా, శ్రీరాముని అక్షరాలతో నిండిన కండువాలను కట్టుకున్నారు. అగళి ఆంజినేయస్వామి దేవాలయంలో కూడా అభిషేకాలను నిర్వహించారు. అదే విధంగా మారుతి నగర్‌లోని సీతారామాంజినేయస్వామి దేవాలయంలో కూడా అభిషేకాలను, ఘనంగా నిర్వహించారు. మహా మంగళ హారతి అనంతరం వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు అయోధ్యరాముని భక్తితోనిండిపోయారు. రామకీర్తనలు పాడుకుంటూ నృత్యాలుచేసిన దృశ్యంచూపరులను ఆకట్టుకుంది.అయోధ్యలో బాలరామునికి ప్రాణప్రతిష్ట చేసిన సమయంలోనే ఇక్కడ అన్ని దేవాలయాల్లో కూడా పూజలు నిర్వహించారు. ఉల్లికెర ఆంజినేయస్వామి దేవాలయంలో కూడా పెద్దఎత్తున పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గాయత్రికాలనీ, జంగమరపల్లి తదితర ఆంజినేయస్వామి దేవాలయాలు కూడా మూల విరాట్‌లను వివిధ రూపాలల్లో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు.

# జగన్ వెంటే జనం ఉన్నారని ఉరవకొండ సభ నిరూపించబోతోంది..!

**- నాలుగున్నరేళ్ళలో నియోజకవర్గంలో ప్రజలకు రూ.3వేల కోట్లు సంక్షేమ ఫలాలు - పరిపాలనకు, సామాజిక సంస్కరణలకు ప్రతీకగా నిలుస్తున్న సీయం జగన్ - మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి ఆసరా కార్యక్రమ సభను జయప్రదం చేయాలి - విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**ఉరవకొండ, జనవరి 22 ప్రభాతవార్త**

ఎన్నికలకు ముందు ఉరవకొండలో 23న జరుగుతున్న సభ జగన్ వెంటే జనం ఉన్నారని నిరూపించబోతోందని నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి నియోజకవర్గం నుండే కాకుండా పక్క నియోజకవర్గాల నుండి అభిమానులు పెద్దఎత్తున తరలివస్తారన్నారు. నాలుగున్నర సంవత్సరాల పాలనలో గతంలో ఎన్నడూ చూడని విధంగా జగన్ పరిపాలన, సామాజిక సంస్కరణలు చేశారన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల ఇంటికే తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలోనే వివిధ సంక్షేమ కార్యమ్రాల ద్వారా 3వేల కోట్ల రూపాయలను రైతులు, మహిళలు అన్నివర్గాల ప్రజలకు అందించారన్నారు. మధ్య దళారీలు లేకుండా పెత్తందారుల అజమాయిషీ లేకుండా నేరుగా లబ్దిదారులకే సంక్షేమ ఫలాలు అందించడంపట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. తప్పుడు సర్వేలతో ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు, దుష్ప్రచారాలను తిప్పికొడుతూ మేము మీ వెంటే ఉన్నామని జగన్‌కు ప్రజలు ఉరవకొండ సభ ద్వారా సందేశాన్ని ఇవ్వనున్నారన్నారు. మంగళవారం జరిగే సభకు జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మహిళా శిశు సంక్షేమ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇతర ముఖ్యులు హాజరవుతున్నారు. ఉరవకొండలో గొప్ప సభ జరుపడానికి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు వై.విశ్వేశ్వరరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైసీపీ రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రామనామ జపంతో మారు మ్రోగిన ఊరు వాడ

**ధర్మవరం, జనవరి 22 ప్రభాతవార్త**


పూజలు అందుకుంటున్న శ్రీరాముడు

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్టతో ఊరువాడ పట్టణాల్లో రామనామ జపంతో మ్రోగాయి. 500 వందల ఏళ్ల నిరీక్షణకు ముగింపు చరిత్రలో నిలిచిపోయే అద్భుత ఘట్టాన్ని ప్రతి ఒక్కరూ రామాలయాల దగ్గర టెలివిజన్‌ల ద్వారా ప్రత్యేక్ష ప్రసారాన్ని ప్రజానీకం వీక్షించారు. తండ్రి మాటను జవదాటని తనయుడు సోదరుడని అభిమానించిన అన్న ఆలిని అనునిత్యం మనసులో నిలుపుకున్న భర్త స్నేహ ధర్మాన్ని పాటించిన మిత్రోత్తముడు ఈ బంధాలు ఎన్ని ఉన్నా ధర్మం తప్పకుండా ప్రజల కోసమే నిరంతరం పాటుపడిన ప్రభువు మొత్తంగా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించిన వాడు శ్రీరాముడు. ఊరు వాడ పల్లె పట్టణాల్లో ఎక్కడ చూసినా రామజపం జగదానంద కారకునికి జేజేలు పలికారు. శ్రీరామరామ రామేతి రమే రామే మనోరమే సహస్ర నామ తత్యుల్యం రామనామ వరాణమే అనే ఉచ్చరణతో భక్తులు, తీర్థప్రసాదాలు తీసుకుని ప్రతి రామాలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో బత్తలపల్లి మండలం వేల్పు మడుగు గ్రామంలో పురోహితులు చంద్రశేఖర్, నారాయణమూర్తిల ఆధ్వర్యంలో సీతారాముల ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.

# తాడిమర్రిలో వైభవంగా సీతారాముల గ్రామోత్సవం

**తాడిమర్రి, జనవరి 22 ప్రభాతవార్త**


సీతారాముల ఊరేగింపు దృశ్యం

అయోధ్యలో జరిగిన రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా తాడిమర్రిలో శ్రీరాముని విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా మంగళవీధిలోని రామాలయంలో మూల విరాట్‌కి పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి పూలజు నిర్వహించారు. అలాగే ఉత్సవ విగ్రహాలకు అబిషేకాలు నిర్వహించి పల్లకిలో అందంగా అలంకరించి ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు, భజన బృందం, గ్రామ ప్రజలు వెంటరాగ, గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా వందలాది మంది పాల్గొని శ్రీరాముని విగ్రహాన్ని దర్శించుకున్నారు.

# గ్రామ గ్రామాన శ్రీరామునికి ప్రత్యేక పూజలు

**రామగిరి, జనవరి 22 ప్రభాతవార్త**


శ్రీరాముని చిత్రపటానికి పూజలు చేస్తున్న పరిటాల సునీత

అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా మండలంలోని గ్రామగ్రామాన సీతారాములకు ప్రత్యేక పూజలు భక్తులు సోమవారం చేపట్టారు. రామాలయం ఉన్న గ్రామాలలో దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించి పచ్చ తోరణాలు కట్టి పూజలు చేయించారు.


అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్న పరిటాల సునీత

మండలంలోని వెంకటాపురం గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత సీతారాముల చిత్రపటానికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అయోధ్య రామాలయంలో ప్రాణ ప్రతిష్ట సమయానికి ఇక్కడ అందరూ అక్షింతలు నెత్తిన వేసుకుని శ్రీరాముని మొక్కులు తీర్చుకున్నారు. భజనలు భక్తి పాటలు ఆలపించారు. దేవాలయాల్లో తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. వెంకటాపురంలో కూడా పరిటాలసునీత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# స్కూల్ మెటీరియల్ పంపిణీ

**కనగానపల్లి, జనవరి 22 ప్రభాతవార్త**



మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎం.ఈ.ఓ అరుణమ్మ, శ్రీదేవిలు

మండల కేంద్రంలో మండల విద్యాశాఖ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పార్మాటివ్, ఎగ్జామ్ ఓఎంఆర్ పీట్స్, గ్రంథాలయ పుస్తకాలు, క్లీనింగ్ మెటీరియల్స్, బైజూస్ టాబ్స్ మొదలగు ఇతర మెటీరియల్స్‌ను ఎంఈఓలు అరుణమ్మ, శ్రీదేవిలు ఆయా పాఠశాల ప్రదానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, నజీర్, హుస్సేన్ అహ్మద్, భ్రమరాదేవి, నాగేంద్రబాషా, బాబు, శివయ్య, ఎ ం.ఆర్‌సి సిబ్బంది రామన్న, బుల్లె రాజేష్‌బాబు, మారుతిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# పావగడ తాలూకా అంతటా మిన్నంటిన శ్రీరామోత్సవ సంబరాలు

**పావగడ, జనవరి 22 ప్రభాతవార్త**


శ్రీరామోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న శమీ వృక్ష అభివృద్ధి సమితి సభ్యులు

జనవరి 22న సోమవారం అయోధ్యలో జరిగిన బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట, రామ మ ందిరం ప్రారంభోత్సవం సందర్భంగా పావగడ తాలూకా అంతటా శ్రీరామోత్సవ సంబరాలు మిన్నంటాయి. తాలూకాలోని అన్ని దేవాలయాలలోనూ ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. తాలూకాలోని దేవాలయాలను అలంకరించి గ్రామాలలో శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలతో తాలూకా మారుమ్రయోగింది. తాలూకాలో పండగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో అనేక హిందూ సంఘటనా సంస్థలు, శ్రీరాముని భక్తులు పాల్గొన్నారు. కొన్ని దేవాలయాలలో అయోధ్యలో జరిగే కార్యక్రమాలను ప్రసారం చేశారు.

# 519 మంది అంగన్‌వాడీలు విధుల్లోకి చేరిక

**గుత్తి, జనవరి 22 ప్రభాతవార్త**


విధుల్లో చేరుతున్న అంగన్‌వాడీలు

గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గుత్తి, గుంతకల్లు, పామిడి పట్టణ ప్రాంతాల్లో 519 మంది అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు సోమవారం విధుల్లో చేరారని సిడిపిఒ ఢిల్లీశ్వరి తెలిపారు. ఆయా ప్రాంతాల పరిధిలో 269 కేంద్రాలు వుండగా 265 మంది అంగన్‌వాడివర్కర్లు, 254 మంది హెల ్పర్లు వున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి సిబ్బంది విధుల్లో చేరారని యదావిధిగా విధులు కొనసాగుతాయని సిడిపిఒ తెలిపారు.

# పావగడ తాలూకాకు తుంగభద్ర నీటిని వెంటనే విడుదల చేయాలి

## - రైతు సంఘం అధ్యక్షుడు పూజారప్ప డిమాండ్

**పావగడ, జనవరి 22 ప్రభాతవార్త**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షులు పూజారప్ప

పావగడ తాలూకాకు తుంగభద్ర నీటిని వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం అధ్యక్షుడు పూజారప్ప డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పీడబ్ల్యూడి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాలూకాలోని అన్ని సంఘ సంస్థలు కలిసి చేసిన పోరాటం వలన తాలూకాకు అప్పటి ప్రభుత్వం నిధులను విడుదల చేసి తుంగభద్ర నుంచి సాగు, తాగునీటిని అందించేఉదకు చర్యలు తీసుకుందని పనులు కూడా దాదాపు పూర్తయినట్లు తెలిపారు. తాలూకాకు వెంటనే తుంగభద్ర నీటిని విడుద లచేయాలని డిమాండ్ చేశారు. మార్చి లోపల నీటిని విడుదల చేయాలన్నారు. తాలూకాలోని చెరువులను మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాక ప్రతి గ్రామ పంచాయితీలోనూ ఇ.ఖాత్నాకోసం పిడిఓలు 15 నుంచి 20 వేల రూపాయల వరకు లంచం తీసుకుంటున్నారని ఆరోపించారు. పెద్ద పెద్ద వాహనాలతో పావగడలో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బైపాస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. నిరంతరంగా పేదలకు బిపిఎల్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాలూకాలో చిరుత, ఎలుగుబంటి దాడులు అధికమయ్యాయని, అటవీ శాఖ అధికారులు స్పందించి వాటిని పట్టుకుని మరొక చోటికి రవాణా చేయాలని సూచించారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఫిబ్రవరి 19వ తేది నుంచి తహశీల్దారు కార్యాలయంలో నిరవదిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బిఎస్పీ మంజునాథ్, నరసప్ప, రామాంజినప్ప, కె.హెచ్.మంజునాథ్; శివ, వీరభద్రప్ప, హనుమంతప్ప, పూజారి చిత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 500 సంవత్సరాల కల నెరవేరిప వేళ

**మడకశిర జనవరి 22 ప్రభాతవార్త;**


శ్రీరాముని చిత్రపటానికి పూజలు చేస్తున్న దృశ్యం

పట్టణంలోని పెనుకొండ రోడ్డులో గల శ్రీగాయిత్రీ మాతా దేవాలయం ఆవరణంలో బిజెపి రాష్ట్ర కిసాన్ ఎ ా ా ఎ ా చ రాయ లసీమ జో నల్ ఇంఛా ర్జ్ ఎస్.చం ద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని అర్చకులు డాక్టర్ కెవిఆర్.గుప్తా శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు చేసి భక్తాదులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ 500 సంవత్సరాల నిరీక్షణ అనేక లక్షల మంది బలిదానాల ఫలితంగా భారతీయుల స్వాభిమానానికి చిహ్నంగా ప్రధాని నరేంద్రమోడీ దూరదృష్టి అంకిత భావంతోనే శ్రీరామ జన్మభూమి ప్రాంతంలో భవ్య శ్రీరామ మందిర ప్రారంభోత్సవం బాలరాముని పునః ప్రాణప్రతిష్ఠ జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిదానందనాయుడు, మార్కెట్ ట్రేడ్ సెల్ కన్వీనర్ సుబ్బరాయుడు, పట్టణ ఉపాధ్యక్షుడు భానుదాస్, నారాయణప్ప, నరసింహులు, బుచ్చిరెడ్డి, నాగరాజు తదితర శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

# గుత్తి పురవీధులు కాషాయమయం

**గుత్తి, జనవరి 22 ప్రభాతవార్త**


గుత్తిలో భారీ ర్యాలీ చేస్తున్న దృశ్యం

అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం గుత్తిలో ఆర్యవైశ్యసంఘం, కోటరామస్వామి అభివృద్ధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీతో పట్టణ వీధులు కాషాయమయమయ్యాయి. ఈ సందర్భంగా చారిత్రకనేపథ్యం కలిగిన రామస్వామి దేవాలయం నుండి అమ్మవారిశాల వరకు పెద్దఎత్తున మహిళలు, పురుషులు, చిన్నారులు కాషాయజెండాలు చేతబూని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అంతకుమునుపు ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిశాలలో మహిళలు ప్రత్యేక వస్త్రదారణతో 5 దీపాలు వెలిగించి శ్రీరాముని పట్ల తమ భక్తిని చాటుకున్నారు. రామస్వామి దేవాలయం అభివృద్ధి కోసం కెపిఎస్ గ్రూప్ సంస్థల ఎండి కొత్రికె శ్రీహరిగుప్తా 5 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గుత్తి మండలంలో 70203 మంది ఓటర్లు

## -తుదిజాబితా విడుదల చేసిన తహశీల్దార్

**గుత్తి, జనవరి 22 ప్రభాతవార్త**


తహశీల్దార్ మహబూబ్‌బాష

గుత్తి మండల వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వెరసి 70,203 మంది ఓటర్లు వున్నారని తహశీల్దార్ మహబూబ్‌బాష వెల్లడించారు. సోమవారం ఓటర్ల తదిజాబితాను తహశీల్దార్ విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలో 38,176 మంది ఓటర్లు వుండగా వారిలో పురుషులు 18,583 మంది, మహిళలు 19,581 మంది, ట్రాన్స్‌జెండర్లు 12 మంది వున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 32,027 మంది ఓటర్లు వుండగా వారిలో పురుషులు 16,055 మంది, మహిళలు 15,971 మంది, ఒకరు ట్రాన్స్‌జెండర్ వున్నారన్నారు. గుత్తి పట్టణ, మండల వ్యాప్తంగా పురుషులు 34,638, మహిళలు 35,552 మంది, ట్రాన్స్‌జెండర్లు 13 మంది వున్నారని తహశీల్దార్ వివరించారు.

# అంగన్వాడి కార్యకర్తలను తొలగించాలను కోవడం అన్యాయం

**మడకశిర జనవరి 22 ప్రభాతవార్త;**


తేదేపా నాయకులు మల్లికార్జున

అంగన్వాడి కార్యకర్తలు సుమారు 41 రోజులుగా నిరవధిక సమ్మెకు ప్రభుత్వం ఏమాత్రం స్పందించగాపోగా వారిని విధుల నుండి తొలగించాలని ఉత్తర్వులు ఇవ్వడం అన్యాయమని తేదేపా నాయకులు ఆర్‌డబ్ల్యూఎస్ విశ్రాంత ఏఈ మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరు గత 41 రోజులుగా రోడ్డుపై బైఠాయించి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం వీరి సమస్యల పట్ల పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తోందని అన్నారు. తమ న్యాయమైన కోర్కెల కోసం పోరాటాలు చేస్తున్న వారిని విధుల నుండి తొలగించాలని ప్రయత్నం చేయడం దుర్మార్గపు చర్య తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంగన్వాడి కార్యకర్తలకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

